


# క్యాంపస్ డ్రైవ్

campus drive

## ప్లేస్‌మెంట్స్‌పై విద్యాసంస్థల ప్రత్యేక దృష్టి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత చదువులు అభ్యసిస్తే చాలదు. చదువుతోపాటు పోటీని తట్టుకునే సామర్థ్యాన్ని, అందుకు అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోక తప్పని రోజులివి. ఈ అంశంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్తు లో వెనుకబడిపోవలసిందే. అందుకే ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలలు ఒక్క విద్యకే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాయి. చదువు చెప్పి అయిందనిపించుకునే రోజులు నుంచి వారికి చక్కని ఉపాధిని కల్పించే బాధ్యతను కూడా ఆయా కళాశాలలు భుజాన వేసుకుంటున్నాయి. అందుకు అవసరమైన శిక్షణను ఇస్తున్నాయి. విద్యార్థుల్లో ఉండే భయాలను తొలగించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం తోపాటు, ఇంటర్వ్యూలను విజయవంతంగా ఎదుర్కొనేలా తర్ఫీదునిస్తున్నాయి. దీంతో చాలా మంది విద్యార్థులు చదువుపూర్తయ్యే సమయానికి ఉద్యోగాన్ని సంపాదించు కోగలుగుతున్నారు. విద్యా సంస్థలు ఇచ్చే శిక్షణకు తోడు విద్యార్థులు మనసుపెట్టి చదివితే బంగారు భవిష్యత్తు వారి సొంతమైనట్టే. నగరంలోని ఆంధ్ర యూనివర్సిటీతోపాటు వివిధ ఇంజనీరింగ్ కళాశాలలు తమ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాయి. వివిధ ప్రముఖ సంస్థలను సంప్రదిస్తూ క్యాంపస్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేస్తూ, వారి ఉపాధి మార్గానికి బాటలు వేస్తున్నాయి. అందుకోసం ప్లేస్‌మెంట్ సెల్‌ను ఏర్పాటు చేసి ఆఫీసర్‌ను నియమించి రిక్రూట్‌మెంట్ బాధ్యతను అప్పగిస్తున్నారు. ప్రభుత్వ సంస్థల్లో ఆ బాధ్యతను ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు నిర్వహిస్తున్నారు.

### విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ (సీఆర్టీ)

కళాశాల ఆవరణలో వివిధ ప్రముఖ సంస్థలు నిర్వహించే క్యాంపస్ ఇంటర్వ్యూలను సునాయాసంగా ఎదుర్కొనేలా విద్యా సంస్థలు శిక్షణ ఇస్తు న్నాయి. అందులో భాగంగా పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, కాంపిటీటివ్ మెథడ్స్, లీగల్, వెర్బల్ ఎబిలిటీ, గ్రామర్, మైండ్ గేమ్స్, రెస్యూమె రైటింగ్ తదితర అంశాల్లో తీర్చిదిద్దుతున్నాయి. వివిధ విభాగాధిపతులు, నిపుణులతో తరగతుల నిర్వహించడం ద్వారా వారిలో కాన్ఫిడెన్స్ లెవల్స్ పెంచుతున్నాయి. ఇటువంటి సెషన్స్‌ను ఇంటర్వ్యూలు నిర్వహించే కొద్దిరోజులు ముందునుంచి ప్రత్యేకంగా చేపడతారు. అలాగే ప్రతి రెండు నెలలకు ఓసారి పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు సెమినార్లు నిర్వహిస్తూ బేసిక్ స్కిల్స్, ప్రాక్టీస్, పాజిటివ్ ఆటిట్యూడ్ డెవలప్ చేస్తున్నారు. ఆయా శిక్షణ తరగతులను పరీక్షలు, సిలబస్‌ను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికైన విద్యార్థుల సంఖ్యను బట్టి ఆయా కళాశాలలకు అడ్మిషన్లలో విపరీతమైన డిమాండ్ పెరుగుతోంది. ఈ కారణంగానే కళాశాలల మధ్య ఈ ఇంటర్వ్యూల కోసం తీవ్ర పోటీ నెలకొంది. ఉత్తమ ప్యాకేజీ తమ విద్యార్థికే దక్కాలని పరితపిస్తున్నాయి.

### ఇంటర్వ్యూల విధానం

ఈ ప్రక్రియను ఒక్కో సంస్థ ఒక్కోవిధంగా నిర్వహిస్తుంటాయి. ప్రధానంగా మూడు రౌండ్ల లో ఎంపిక పూర్తి చేస్తుంటాయి. విద్యార్థి ప్రతిభాపాటవాలను పూర్తిగా పరీక్షిస్తాయి. వారి మెరిట్‌నే కాకుండా మిగిలిన అంశాలను క్షుణ్ణంగా వెలికితీస్తాయి. అందులోభాగంగా తొలుత రాత పరీక్ష నిర్వహిస్తాయి. అందులో కటాఫ్ మార్కులను నిర్ణయించి ఉత్తీర్ణులైన వారికి గ్రూప్ డిస్కషన్లు, ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తున్నాయి. అంతర్జాతీయ సంస్థ ల ఎంపిక విధానం మరింత కఠినతరంగా ఉం టుంది. ఇటీవల అమేజాన్ సంస్థ నాలుగు రౌండ్లు నిర్వహించింది.

### సెల్ ఏర్పాటు...అధికారుల నియామకం

**పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, కాంపిటీటివ్ మెథడ్స్, గ్రామర్ తదితర అంశాల్లో శిక్షణ**

**కళాశాలల మధ్య తీవ్ర పోటీ మూడు రౌండ్లలో విద్యార్థులను ఎంపిక చేసుకుంటున్న కంపెనీలు**

**సబ్జక్టు నాలెడ్జ్‌తో పాటు ఇంగ్లీష్, జీకేపై పట్టు అవసరం అంటున్న ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ అధికారులు**

దృష్టంతా టీచింగ్ రంగంపైనే కేంద్రీకృతమై ఉంటుంది. సంఘం లో గౌరవం, హోదా, కావలసినంత వేతనం ఈ రంగంలో లభిస్తుండడంతో యువతులు ఎక్కువగా అటువైపు మళ్లుతున్నారు.

ఆంధ్ర యూనివర్సిటీలో..ఈ ఏడాది నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 670 మంది బీటెక్ విద్యార్థులు వివిధ సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించారు. మరో 50 మందిని వివిధ సంస్థలు అర్హులుగా గుర్తించాయి. వీటిలో అత్యధికంగా ఐటీ సంస్థలు ఉంటున్నాయి. ఎక్కువగా కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు ఈ ఇంటర్వ్యూల్లో విజయం సాధించారు. మెకానికల్ విద్యార్థులకు అవకాశాలు కాస్తా తక్కువగా ఉన్నా కోర్ కంపెనీల్లో ఉత్తమమైన ప్యాకేజీలు సాధించగలుగుతున్నారు. వందమంది ఇంటర్వ్యూలకు హాజరైతే 90 శాతం విజయం సాధించగలుగుతున్నారు. ఒకసారి ఎంపికైన విద్యార్థులకు మరోసారి ఇంటర్వ్యూల్లో పాల్గొనే అవకాశం ఇవ్వరు. అలాగే ఇక్కడ అకడమిక్ ఇయర్ పూర్తయినా, ఉద్యోగం రాని విద్యార్థులు తరువాత కూడా ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశాన్ని కల్పిస్తున్నారు.

## ఇంగ్లీష్, జీకేపై పట్టు అవసరం

**-రామ్ తురగ, ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ అధికారి, గీతం వర్సిటీ**



విద్యార్థులకు సబ్జెక్టు, నాలెడ్జ్‌తోపాటు భావప్రకటన సామర్థ్యం అవసరం. టీసీఎస్ లాంటి సంస్థలు ఇంటర్ మార్కులకు ప్రాధాన్యం ఇస్తే, కొన్ని ఐటీ సంస్థలు ఆంగ్ల పరిజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకుంటాయి. ఐటీ సంస్థల్లో ఉద్యోగం పొందాలంటే ఇంగ్లీష్, జీకే అవసరం. టీమ్ వర్క్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తాయి. అందులో భాగంగానే గ్రూప్ డిస్కషన్లు నిర్వహిస్తారు. ఇందులో రాజకీయ, సామాజిక అంశాల ప్రస్తావన ఉంటుంది. పత్రికలు చదివేవారు ఈ రౌండ్‌ను సులభంగా అధిగమించగలరు.



గాయత్రి విద్యాపరిషత్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్...ఈ కళాశాల విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు నేక్‌టెక్, ఏమ్‌కేట్ పరీక్షలకు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కొందరు సీఎస్‌సీ విద్యార్థులు మిషన్ ఆర్ అండ్ డీ ట్రైనింగ్‌కు ఎంపికయ్యారు. ఈ ఏడాది నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు మొత్తం 164 మంది విద్యార్థులు హాజరుకాగా 68 మంది ఎంపికయ్యారు. ఇటీవల ఏడుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. టీసీఎస్‌కు 19 మంది ఎంపికయ్యారు. సీఎస్సీ విద్యార్థులకు అత్యధికంగా ఏడాదికి రూ.3.8 లక్షలు ప్యాకేజీ ఆఫర్ చేయగా, టీసీఎస్ రూ.3.14 చెల్లించనుంది. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్వ్యూలనుసమర్థంగా ఎదుర్కొనేలా ప్రత్యేక శిక్షణ తరగతుల ద్వారా తీర్చిదిద్దుతున్నామని ప్లేస్‌మెంట్ అధికారి వంశీ తెలిపారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో విద్యార్థులు మంచి కంపెనీల్లో ఉద్యోగాలు సాధించగలిగారన్నారు.

### విద్యార్థులకు చాయిస్..

కొందరు మెరిట్ విద్యార్థులు రెండు, మూడు సంస్థల్లో ఎంపికవుతుంటారు. అటువంటి వారు వార్షిక ఆదాయం, సంస్థ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటున్నారు. ఎక్కువ మంది కాస్తా జీతం తక్కువైనా పెద్ద సంస్థలో పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అలాగే ఈ ఇంటర్వ్యూలకు పలువురు విద్యార్థులు దూరంగా కూడా వుంటున్నారు. విదేశాల్లో ఉద్యోగాలు, ఉన్నత చదువులు చదవాలనుకునే వారు వీటి జోలికి పోరు. అలాగే కొంతమంది కేవలం విద్యనభ్యసించేందుకే వస్తుంటారు. భవిష్యత్తులో వ్యాపార రంగంలో స్థిరపడాలనుకునే వారు, వివిధ క్రీడల్లో ప్రావీణ్యం ఉన్నవారు ఇంటర్వ్యూలకు హాజరుకారు. పీజీ కోర్సులు చేయాలనుకునేవారు,

గేట్ వంటి పరీక్షల కోసం లాంగ్‌టర్మ్ తీసుకునేవారు కూడా వీటికి దూరంగా ఉంటారు. అలాగే ఎంటెక్ చదివే విద్యార్థులు కూడా ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలపై ఆసక్తి చూపరు. వారి

### విద్యార్థులు ఎంపికైన సంస్థలు

ఐబీఎం సంస్థకు 91 మంది, ఐటీసీకి ఏడుగురు, విప్రోకు 163 మంది, ఇన్ఫోసిస్‌కు 163 మంది, ఎసెంచ్యూర్‌కు 110 మంది, అనలైటిక్స్ కోషంట్‌కు ఇద్దరు ఎంపికయ్యారు. ఎల్‌అండ్‌టీ నిర్వహించిన ఇంటర్వ్యూల ఫలితాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. వీరిలో ఏడాదికి రూ.8 లక్షలు ప్యాకేజీకి ఓ విద్యార్థి ఎంపిక కాగా, చాలామంది రూ.3.5 లక్షలకు ఎంపికయ్యారు.

### మరింత సక్సెస్‌కు మోటివేషన్ అవసరం

**-ఎం.శశి, ప్లేస్‌మెంట్ అధికారి, ఏయూ, ఇంజనీరింగ్ విభాగం**



విద్యార్థులు ఇంటర్వ్యూల్లో విజయం సాధించేందుకు మరింత మోటివేషన్ అవసరం. వారిలో ఉన్న భయాలను పోగొట్టి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి. ఒకటి, రెండు ఇంటర్వ్యూల్లో ఫెయిలైనా, అనుభవంగా ఉపయోగపడుతుంది. వివిధ రంగాల్లో నిపుణులతో వారిని సన్నద్ధం చేయాలి. అప్పుడు నూటికి నూరు శాతం విజయం సాధించగలుగుతా రు. ప్రైవేటు కళాశాలలతో పోలిస్తే మా సక్సెస్ శాతమే అధికం. నిష్ణాతులతో తరగతులు నిర్వహించి ఇంటర్వ్యూలకు సన్నద్ధం చేస్తున్నాం.

గీతం విశ్వవిద్యాలయంలో...ఈ ఏడాది నిర్వహించిన ఇంటర్వ్యూల్లో మొత్తం 952 మంది విద్యార్థులు వివిధ సంస్థల్లో ఉద్యోగాలు సాధించారు. టాటా కన్సల్టెన్సీ (టీఎంసీ), పోర్ట్‌వేర్, డెల్లాయిట్, మ్యూసిగ్మా, టెక్‌మహీంద్రా, విప్రో సంస్థల్లో 402 మంది ఉద్యోగాలు పొందారు. హెచ్‌బీసీ సాఫ్ట్‌వేర్ రంగం కోసం 30 మందిని ఎంపిక చేసింది. మ్యూసిగ్మా, డెల్లాయిట్, పోర్ట్‌వేర్ సంస్థలు రూ.5.5 లక్షలు ఇస్తుండగా, మిగిలిన సంస్థలు రూ.3.5 లక్షలు చెల్లించనున్నాయి. విద్యార్థులు ట్రైనింగ్ సమయంలో చూపే ప్రతిభ ఆధారంగా వేతనాల చెల్లింపులో వ్యత్యాసం ఉంటుంది. రూ.3.5 లక్షలు చెల్లించదలచిన సంస్థ ఆ మొత్తాన్ని రూ.4 లక్షలు అంతకంటే ఎక్కువ చెల్లించే ఆస్కారం కూడా ఉంటుంది.

### కాన్ఫిడెన్స్ పెరిగింది..

**-విజయ్‌కుమార్, మెరైన్ ఇంజనీరింగ్, ఏయూ**



గతంలో ఓ ఇంటర్వ్యూకి వెళ్లా. సెలక్ట్ కాలేదు. కానీ కాన్ఫిడెన్స్ పెరిగింది. ఎలా ఫేస్ చేయాలో ఓ అవగాహన వచ్చింది. ఇక్కడ నిర్వహించే శిక్షణలో కాస్తా శ్రద్ధ వహించి సునాయాసంగా రెండవసారి విజయం సాధించగలిగాను. విప్రోలో రూ.3.25 లక్షలకు చేరబోతున్నాను. రానున్న రోజుల్లో కోర్ కంపెనీల్లో అవకాశం కోసం ప్రయత్నిస్తాను.

### జీతం కంటే సంస్థ ముఖ్యం

**-వంశీకృష్ణ, ఈసీఈ, ఏయూ**

ఇన్ఫోసిస్, విప్రో రెండింటికీ ఎంపికయ్యాను. ఒక సంస్థ రూ.3.8, మరో సంస్థ రూ.3.25 ఆఫర్ చేశాయి. అయితే జీతం కన్నా సంస్థ ముఖ్యం. పేరున్న కంపెనీల్లో ఉద్యోగం చేయడం వల్ల భవిష్యత్తు బాగుంటుంది. వర్సిటీలో ఇచ్చే ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఇంటర్వ్యూలో విజయం సాధించేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. మనలో స్కిల్స్ డెవలప్ అవుతాయి.

### నిష్ణాతుల సూచనలు పాటించాలి

**-మెహర్ చరణ్, గాయత్రీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీ**



టీసీఎస్‌కు ఎంపికయ్యాను. టెక్నికల్ రౌండ్ తరువాత మొత్తం మూడు రౌండ్లలో ఎంపిక పూర్తయింది. మా కళాశాలలో రెండు ఇనిస్టిట్యూట్‌ల నుంచి వచ్చిన అతిథులు తీసుకున్న తరగతులు ఎంతగానో సహకరించాయి. నిష్ణాతులు సూచనలు పాటిస్తే సలభంగా పాస్ కావచ్చు. టెక్నికల్ స్కిల్స్‌లో వేగం పెరుగుతుంది. ఇంటర్వ్యూలో కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరం. అందుకే శిక్షణ తీసుకుంటే ఉత్తమం.

### శిక్షణ తీసుకుంటే ఉపయోగకరం

**-తన్మయ, సీఎస్‌సి, ఏయూ**



ఇంగ్లీష్ నాలెడ్జ్‌పై ఇంటర్వ్యూలో ప్రధానంగా దృష్టిసారించారు. నేను ఏయూ నిర్వహించిన సీఆర్టీకి అటెండ్ కాలేదు. కానీ జీఆర్ఈ కోచింగ్ తీసుకున్నాను. అది నాకు సహకరిస్తుందనే దీమాతోనే వున్నా. అలాగే ఐబీఎంలో విజయం సాధించాను. రూ.3.15 ప్యాకేజీ ఇస్తున్నారు. అన్నింటికన్నా హెచ్‌ఆర్ రౌండ్ కూల్‌గా సాగింది. నేరుగా ఇంటర్వ్యూలు అటెండ్ చేసేకన్నా, ట్రైనింగ్ తీసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.